



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
జూన్ 2, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## జూన్ 15 డెడ్‌లైన్.. లేకుంటే ఢిల్లీపై దండయాత్ర!

కేంద్ర ధాన్య కొనుగోళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర హెచ్చరిక

కిషన్‌రెడ్డి ఇంటిముందు ధాన్యం కుప్పలు పోస్తామన్న ప్రకటన

తుమ్మిడిహెట్టి విషయంలో మహారాష్ట్ర వైఖరిపై అసహనం

ఇళ్లులేని పేదలందరికీ గృహాలు.. సెప్టెంబరులో మరో లక్ష గృహప్రవేశాలు

రైతు, గిరిజన, గృహ హామీల అమలే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం

కుమురంభీం జిల్లాలో కాంగ్రెస్ సభలో కేంద్రం, బీజేపీపై విమర్శల వర్షం

కాగజ్‌నగర్, జూన్ 1: రాష్ట్ర రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాల్సిందేనని, తెలంగాణ రైతుల ప్రయోజనాలను విస్మరిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వెనుకాడబోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. జూన్ 15లోపు ధాన్య సేకరణ ప్రక్రియను పూర్తి స్థాయిలో చేపట్టకపోతే కేంద్ర ప్రభుత్వంపై ప్రత్యక్ష ఉద్యమానికి దిగుతామని స్పష్టం చేశారు. అవసరమైతే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నివాసం ముందు ధాన్యం కుప్పలు పోసి నిరసన వ్యక్తం చేస్తామని ప్రకటించారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ క్రాస్‌రోడ్డు వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి, రైతు సమస్యల నుంచి గిరిజన అభివృద్ధి వరకు పలు అంశాలపై తన ప్రభుత్వ వైఖరిని వివరించారు. రాష్ట్ర రైతాంగం పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని ఆరోపిస్తూ, పంజాబ్, హరియాణాకు ఇచ్చే ప్రాధాన్యత తెలంగాణకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించిందని, కానీ కేంద్రం తన బాధ్యతను నిర్వర్తించడంలో నిర్లక్ష్యం



## నైరుతి రాక ఆలస్యం..

మరో 2,3 రోజుల్లో కేరళలోకి ప్రవేశం!

గాలుల తీవ్రత బలహీనపడటమే జాప్యానికి కారణం

ఈ ఏడాది వర్షపాతం సాధారణం కంటే తక్కువగా అంచనా

ఉత్తర భారతంలో కొనసాగుతున్న వడగాలులు

## రాయదుర్గంలో రియల్ భూమ్.. ఎకరానికి రూ.204 కోట్లు!

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో మరోసారి రికార్డుల మోత మోగింది. నగరంలోని అత్యంత కీలకమైన రాయదుర్గం ప్రాంతంలో ఎకరం భూమి ఏకంగా రూ.204 కోట్లు పలికింది. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) సోమవారం నిర్వహించిన ఈ–వేలంలో ఈ భారీ ధర నమోదైంది. ఈ అమ్మకంతో రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి భారీగా ఆదాయం సమకూరింది. రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లో ఉన్న 5.09 ఎకరాల ప్లాట్‌ను టీజీఐఐసీ ఈ–వేలంలో ఉంచింది. ఇందులో ప్రముఖ నిర్మాణ సంస్థ వంశీరామ్ బిల్డర్స్ ఎకరాకు రూ.204 కోట్ల చొప్పున, మొత్తం సుమారు రూ.1,040 కోట్లకు ఈ భూమిని దక్కించుకుంది. ఈ ప్లాట్‌కు ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధర ఎకరానికి రూ.139 కోట్లు కాగా, దాని కంటే 46.8 శాతం అధిక ధరకు అమ్ముడుపోవడం విశేషం. ఇటీవల ఇదే ప్రాంతంలో 6.29 ఎకరాల భూమిని గౌరా వెంచర్స్ సంస్థ ఎకరాకు రూ.237 కోట్ల చొప్పున సుమారు రూ.1,490 కోట్లకు కొనుగోలు చేసింది. తాజాగా జరిగిన వేలంతో కలిపి, ఈ రెండు ప్లాట్ల (మొత్తం 11.38 ఎకరాలు) అమ్మకం ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.2,529 కోట్ల ఆదాయం వచ్చినట్లయింది. హైదరాబాద్ ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్,




నాలెడ్జ్ సిటీకి సమీపంలో ఉండటంతో రాయదుర్గం భూములకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. వరుసగా నమోదవుతున్న ఈ రికార్డు ధరలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంపై పెట్టుబడిదారులకు ఉన్న అపారమైన విశ్వాసాన్ని స్పష్టం చేస్తున్నాయి. వేలానికి అసాధారణ స్పందన లభించిందని, పోటీ తీవ్రంగా ఉండటంతోనే ఊహించిన దానికంటే ఎక్కువ ధర పలికిందని టీజీఐఐసీ అధికారులు తెలిపారు.

## కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు: చంద్రబాబు



కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే, ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకాలు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయిన కడుపు మంటతోనే రాష్ట్రంలో విద్వేషాలు రగిల్చేందుకు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరంలో సోమవారం జరిగిన 'పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలను ఏకిపారేశారు. గత ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే, వైసీపీ ఇంకా విధ్వంసాన్ని కొనసాగించే ప్రయత్నంలోనే ఉందని చంద్రబాబు విమర్శించారు. "సుపరిపాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోంది. వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి చంపి గుండెపోటు డ్రామా ఆడారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి కోడికత్తి, గులకరాయి నాటకాలతో ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు అధికారం కోల్పోయాక కూడా వారి బుద్ధి మారలేదు" అని మండిపడ్డారు. ఇటీవల జరిగిన పలు ఘటనలను ప్రస్తావిస్తూ వైసీపీ కుట్రలను ఆయన ఎండగట్టారు. "పరామర్శకు వెళుతూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపి పొదల్లో పడేశారు. ఇటీవల కడపకు చెందిన ఓ పాస్టర్‌ను పంపి మాపై హత్యాయత్నం డ్రామా ఆడారు. అంతకుముందు పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి ప్రమాదంలో చనిపోతే, దాన్ని కూడా మాకు అంటగట్టాలని చూశారు. సీసీకెమెరాలతో ఈ కుట్రలు బట్టబయలత్తూయ్యాయి. సాక్షాత్తు తిరుమల కొండపై సాక్షి మీడియా ప్రతినిధులే మద్యం బాటిళ్లు పడేసి అపవిత్రం చేసేందుకు ప్రయత్నించారు. కడపలో పెద్ద దస్తగిరిని ఆస్తుల వివాదంలో వైసీపీ వారే హత్య చేసి, టీడీపీపై నెపం మోపజూశారు. చివరికి నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది కూడా వైసీపీ కార్యకర్తే. అందుకే ఆ వార్తను సాక్షి పత్రికలో రాయలేదు. కాకినాడలో దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీకి వైసీపీ సన్మానాలు చేసింది. ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్న వారి ఆటలు సాగనీయం" అని చంద్రబాబు హెచ్చరించారు. జూన్ 4వ తేదీ రాష్ట్ర చరిత్రలో విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి కలిగిన రోజుగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. "గత పాలనలో ప్రజలు బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ భయం పోయింది. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేదల కోసం పనిచేస్తున్నాం. రూ.10 లక్షల కోట్ల అప్పులున్నా, పెన్షన్లను రూ.1,000 పెంచి రూ.4,000 చేశాం. దివ్యాంగులకు రూ.6,000, ఆరోగ్య పెన్షన్లను రూ.10,000, రూ.15,000కు పెంచాం. 2024 జూలై నుంచి ఇప్పటివరకు రూ.65,887 కోట్లు ఎన్టీఆర్ భరోసా కింద అందించాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు," అని చంద్రబాబు వివరించారు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం తప్ప, ప్రజల కష్టాలు తెలియవని, అందుకే ప్రతీ నెలా ఒకటో తేదీన నేరుగా ప్రజల వద్దకే వచ్చి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు.

## కొలువుల క్యాలెండర్‌కు శ్రీకారం

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన ఉద్యోగార్థులకు టీజీపీఎస్సీ గుడ్‌న్యూస్

నేటి నుంచే వరుస నోటిఫికేషన్ల జారీకి కమిషన్ సన్నాహాలు

తొలి విడతలో 280 పోస్టులతో 3 ప్రకటనలు

వారం రోజుల్లో మరో 3 నోటిఫికేషన్లు విడుదల

ఇకపై ప్రతి నెలా

రెండు నుంచి మూడు ఉద్యోగ ప్రకటనలు

నియామక ప్రక్రియను గరిష్ఠంగా తొమ్మిది నెలల్లో పూర్తి చేస్తామన్న టీజీపీఎస్సీ



హైదరాబాద్, జూన్ 2: తెలంగాణలో ఉద్యోగార్థులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కొలువుల జాతరకు తెరలేచింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్ణయించింది. ఇకపై ఉద్యోగ ప్రకటనలు ఒకేసారి భారీగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని, ప్రతి నెలా రెండు నుంచి మూడు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ప్రకటించారు. తొలి విడతలోనే 280 పోస్టుల భర్తీకి సంబంధించిన మూడు నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి. కాలుష్య నియంత్రణ మండలిలో సహాయ పర్యావరణ ఇంజినీర్ల పోస్టులతో పాటు రోడ్లు--భవనాల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. దీనితో పాటు మరో వారం రోజుల్లో మరో మూడు నోటిఫికేషన్లు విడుదలయ్యే అవకాశం ఉందని కమిషన్ వెల్లడించింది. గతంలో నోటిఫికేషన్ల విడుదల, పరీక్షలు, ఫలితాల ప్రక్రియల్లో నెలల తరబడి జాప్యం జరిగేదని విమర్శలు వచ్చాయి. ఈ పరిస్థితికి ముగింపు పలకాలని నిర్ణయించిన టీజీపీఎస్సీ, ఉద్యోగ నియామకాలను నిరంతర ప్రక్రియగా మార్చేందుకు కార్యాచరణ రూపొందించింది. ఖాళీలు వచ్చిన వెంటనే వాటిని గుర్తించి నోటిఫికేషన్లు ఇవ్వడంతో పాటు, ఫలితాలను కూడా దశలవారీగా విడుదల చేసే విధానాన్ని అమలు చేయాలని యోచిస్తోంది. ఆర్థికశాఖ నుంచి ఇప్పటికే అనుమతి పొందిన 3,800 పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు కమిషన్ తెలిపింది. వీటిలో అటవీ శాఖకు చెందిన 1,393 బీట్ ఆఫీసర్ పోస్టులు కూడా ఉన్నాయి. శాఖల వారీగా ప్రతిపాదనలు అందిన వెంటనే ప్రకటనలు జారీ చేస్తామని అధికారులు పేర్కొన్నారు. పేపర్ లీకేజీలు, ముద్రణ, రవాణా వంటి సమస్యలకు చెక్ పెట్టేందుకు కంప్యూటర్ ఆధారిత పరీక్షల వైపు టీజీపీఎస్సీ అడుగులు వేస్తోంది. దాదాపు 90 శాతం నియామక పరీక్షలను సీబీఆర్‌టీ పద్ధతిలో నిర్వహించాలని కమిషన్ భావిస్తోంది. ఈ విధానం అమల్లోకి వస్తే పరీక్షల నిర్వహణ సమయం తగ్గడమే కాకుండా, ఫలితాల ప్రక్రియ కూడా వేగవంతమవుతుందని అధికారులు చెబుతున్నారు. పరీక్ష పూర్తయిన వెంటనే అభ్యర్థులు తమ ప్రాథమిక స్కోరును స్క్రీన్‌పై చూసే అవకాశం ఉండటం విశేషం. దీంతో పారదర్శకతతో పాటు వేగవంతమైన నియామకాలు సాధ్యమవుతాయని కమిషన్ భావిస్తోంది. టీజీపీఎస్సీ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబర్చినా తుది ఎంపికలో చోటు దక్కని అభ్యర్థుల కోసం 'ప్రతిభా వారధి' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకురావాలని కమిషన్ యోచిస్తోంది. ప్రభుత్వ ఒప్పంద ఉద్యోగాలు, కార్పొరేషన్లు, ప్రైవేట్ రంగ సంస్థల్లో మెరిట్ అభ్యర్థులకు అవకాశాలు కల్పించే విధంగా ఈ వ్యవస్థ ఉండనుంది. ఒకే దశ పరీక్షలతో జరిగే నియామకాలను మూడు నుంచి ఆరు నెలల్లో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కమిషన్ తెలిపింది. బహుళ దశల పరీక్షలు ఉన్న పోస్టులను కూడా గరిష్ఠంగా తొమ్మిది నెలల్లో భర్తీ చేస్తామని స్పష్టం చేసింది. నియామకాల్లో జాప్యానికి తావులేకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగుతామని పేర్కొంది.

# జేఈఈ అడ్వాన్స్‌లో ప్రతిభ చాటిన నల్లా కాన్షిరామ్

## ఆల్ ఇండియా స్థాయిలో 5407వ ర్యాంకు సాధన



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 1 : దేశంలోని అత్యున్నత సాంకేతిక విద్యాసంస్థలైన భారతీయ సాంకేతిక విద్యా సంస్థలు (ఐఐటీలు)లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో నల్లా కాన్షిరామ్ విశేష ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా స్థాయిలో 5407వ ర్యాంకు సాధించారు. దేశవ్యాప్తంగా మే 17న నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు సుమారు 1.90 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో కాన్షిరామ్ అత్యుత్తమ ప్రతిభతో మంచి ర్యాంకు సాధించి ఐఐటీలో ప్రవేశానికి అర్హత పొందారు. అంతకుముందు ఏప్రిల్‌లో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది విద్యార్థులు హాజరుకాగా, అందులో దాదాపు 2 లక్షల మంది మాత్రమే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారు. నల్లా కాన్షిరామ్ 92 పర్సంటైల్ సాధించి అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత పొందారు.ఈ సందర్భంగా తన విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులు, కోచింగ్ సంస్థ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నల్లా రాధాకృష్ణ, చీరాల అన్నపూర్ణలకు కాన్షిరామ్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ప్రతిభావంతమైన ఇంజనీర్‌గా ఎదిగి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కాన్షిరామ్ సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# తాజ్ పూర్ గ్రామంలో సర్పంచ్ ర్యాకల ఆధ్వర్యంలో సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు!





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం ,తాజ్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం. నిరుపేదల జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాన్ని నింపుతుందని అన్నారు. మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం నుండి 5 లక్షల ఆర్థిక సహాయం అందితుండడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జూన్ 15 డెడ్‌లైన్.. లేకుంటే ఢిల్లీపై దండయాత్ర!

ధాన్యాన్ని సేకరించిందని, కానీ కేంద్రం తన బాధ్యతను నిర్వర్తించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని సీఎం విమర్శించారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించడం మాత్రమే సరిపోదని, దాన్ని పూర్తిగా కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందించకపోవడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. తుమ్మిడిహెట్టి అంశంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో ఏడాదికిపైగా చర్చలు జరుపుతున్నప్పటికీ స్పష్టమైన స్పందన రావడం లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం రెండు వేల ఎకరాల భూమి అంశం పరిష్కారమైతే ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు శాశ్వత నీటి భద్రత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్రం మధ్యవర్తిత్వం చేయాలని కోరినా స్పందన లేకపోవడం విచారకరమన్నారు. ఐటీడీఏ పరిధిలోని గూడేలు, తండాల్లో ఇళ్లులేని ప్రతి కుటుంబానికి గృహం అందించడమే లక్ష్యమని సీఎం వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా అర్హుల జాబితా సిద్ధం చేస్తామని, ప్రభుత్వం గృహాల మంజూరులో ఎలాంటి వివక్ష చూపదని హామీ ఇచ్చారు. తొలి విడతలో ఇప్పటికే లక్షా ఇరవై ఐదు వేల గృహప్రవేశాలు పూర్తయ్యాయని, సెప్టెంబరు 17న మరో లక్ష ఇళ్ల ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఖజానాపై ఒత్తిడి ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను ఆపబోమని సీఎం స్పష్టం చేశారు. కొన్ని చెల్లింపుల్లో ఆలస్యం జరిగినా పేదల గృహ నిర్మాణ నిధుల విడుదలలో మాత్రం ఎక్కడా జాప్యం చేయలేదన్నారు. గత ప్రభుత్వాలు మధ్యలో వదిలేసిన ఇళ్ల నిర్మాణాలను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. సభలో మాట్లాడిన మంత్రులు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర అభివృద్ధి కొద్ది నియోజకవర్గాలకే



పరిమితమైందని ఆరోపించారు. గృహ నిర్మాణం, గిరిజన సంక్షేమం, ఉద్యోగాల కల్పనలో ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోళ్లు, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు, తెలంగాణ ప్రయోజనాల విషయంలో కేంద్రం వైఖరి మారకపోతే రాజకీయంగా పెద్ద ఉద్యమం తప్పదని సీఎం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. జూన్ 15ను డెడ్‌లైన్‌గా ప్రకటిస్తూ కేంద్రానికి ఆయన ఇచ్చిన హెచ్చరిక రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి రేకెత్తిస్తోంది.

# కొలువుల క్యాలెండర్‌కు శ్రీకారం



అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. దీనితో పాటు మరో వారం రోజుల్లో మరో మూడు నోటిఫికేషన్లు విడుదలయ్యే అవకాశం ఉందని కమిషన్ వెల్లడించింది. గతంలో నోటిఫికేషన్ల విడుదల, పరీక్షలు, ఫలితాల ప్రక్రియల్లో నెలల తరబడి జాప్యం జరిగేదని విమర్శలు వచ్చాయి. ఈ పరిస్థితికి ముగింపు పలకాలని నిర్ణయించిన టీజీపీఎస్సీ, ఉద్యోగ నియామకాలను నిరంతర ప్రక్రియగా మార్చేందుకు కార్యాచరణ రూపొందించింది. ఖాళీలు వచ్చిన వెంటనే వాటిని గుర్తించి నోటిఫికేషన్లు ఇవ్వడంతో పాటు, ఫలితాలను కూడా దశలవారీగా విడుదల చేసే విధానాన్ని అమలు చేయాలని యోచిస్తోంది. ఆర్థికశాఖ నుంచి ఇప్పటికే అనుమతి పొందిన 3,800 పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు కమిషన్ తెలిపింది. వీటిలో అటవీ శాఖకు చెందిన 1,393 బీట్ ఆఫీసర్ పోస్టులు కూడా ఉన్నాయి. శాఖల వారీగా ప్రతిపాదనలు అందిన వెంటనే ప్రకటనలు జారీ చేస్తామని అధికారులు పేర్కొన్నారు. పేపర్ లీకేజీలు, ముద్రణ, రవాణా వంటి సమస్యలకు చెక్ పెట్టేందుకు కంప్యూటర్ ఆధారిత పరీక్షల వైపు టీజీపీఎస్సీ అడుగులు వేస్తోంది. దాదాపు 90 శాతం నియామక పరీక్షలను సీబీఆర్‌టీ పద్ధతిలో నిర్వహించాలని కమిషన్ భావిస్తోంది. ఈ విధానం అమల్లోకి వస్తే పరీక్షల నిర్వహణ సమయం తగ్గడమే కాకుండా, ఫలితాల ప్రక్రియ కూడా వేగవంతమవుతుందని అధికారులు చెబుతున్నారు. పరీక్ష పూర్తయిన వెంటనే అభ్యర్థులు తమ ప్రాథమిక స్కోరును స్క్రీన్‌పై చూసే అవకాశం ఉండటం విశేషం. దీంతో పారదర్శకతతో పాటు వేగవంతమైన నియామకాలు సాధ్యమవుతాయని కమిషన్ భావిస్తోంది. టీజీపీఎస్సీ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబర్చినా తుది ఎంపికలో చోటు దక్కని అభ్యర్థుల కోసం 'ప్రతిభా వారధి' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకురావాలని కమిషన్ యోచిస్తోంది. ప్రభుత్వ ఒప్పంద ఉద్యోగాలు, కార్పొరేషన్లు, ప్రైవేట్ రంగ సంస్థల్లో మెరిట్ అభ్యర్థులకు అవకాశాలు కల్పించే విధంగా ఈ వ్యవస్థ ఉండనుంది. ఒకే దశ పరీక్షలతో జరిగే నియామకాలను మూడు నుంచి ఆరు నెలల్లో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కమిషన్ తెలిపింది. బహుళ దశల పరీక్షలు ఉన్న పోస్టులను కూడా గరిష్ఠంగా తొమ్మిది నెలల్లో భర్తీ చేస్తామని స్పష్టం చేసింది. నియామకాల్లో జాప్యానికి తావులేకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగుతామని పేర్కొంది.

**ఓటీఆర్ నవీకరణకు పిలుపు**

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 32 లక్షల మంది అభ్యర్థులు వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్) చేసుకున్నప్పటికీ, ప్రస్తుతం పోటీ పరీక్షలకు ఆసక్తి చూపుతున్న వారు 7 నుంచి 8 లక్షల మందే ఉన్నారని కమిషన్ తెలిపింది. ఉద్యోగార్థులు తమ వ్యక్తిగత, విద్యార్హతల వివరాలను వెంటనే అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. రాబోయే నెలల్లో వరుస నోటిఫికేషన్లు, నిరంతర నియామక ప్రక్రియలతో తెలంగాణలో ఉద్యోగాల భర్తీ కొత్త దశలోకి అడుగుపెట్టబోతోందని టీజీపీఎస్సీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఎందుకు ఈ నిర్లక్ష్యం? రేవంత్ ప్రభుత్వానికి రాంచందర్ రావు ప్రశ్న

**ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందన్న రాంచందర్‌రావు**

**ధాన్యం పేరుకుపోయి రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన**

**బీజేపీ ఆందోళనలతో ప్రభుత్వం కొంత కదిలిందని వ్యాఖ్య**



తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో కొనుగోళ్లు సాగుతున్న తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. "చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని నాడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మరి ఇప్పుడెందుకు ఈ నిర్లక్ష్యం?" అని రాంచందర్ రావు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపైనే ధాన్యం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కొనుగోళ్లను ఆలస్యం చేస్తోందని, దిగుబడికి సంబంధించిన సరైన గణాంకాలను కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రాలు సేకరించిన ధాన్యానికి మాత్రమే కేంద్రం నిధులు రీయింబర్స్ చేస్తుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం వల్లే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని గుర్తుచేశారు. ధాన్యం తరలింపులో జరుగుతున్న జాప్యంపై బీజేపీ చేసిన ఆందోళనలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. బీజేపీ నిరంతరాయంగా చేసిన నిరసనలు, పోరాటాల వల్లే ఎట్టకేలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించాల్సి వచ్చిందని అన్నారు. బీజేపీ ఒత్తిడి వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం అంతో ఇంతో కదిలిందని చెప్పారు. రైతుల వద్ద మిగిలి ఉన్న ప్రతి ధాన్యం గింజను ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమావేశంలో రేపు (జూన్ 2న) ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు రాంచందర్ రావు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ గడ్కరీతో పాటు పలువురు కేంద్ర సీనియర్ నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పుడు తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో జనసేన సభకు పోలీసుల అనుమతి నిరాకరణ

**శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని డీసీపీ వెల్లడి**

**ఏపీ నేతల వ్యాఖ్యలతో రాష్ట్రంలో ఉద్రిక్తతలు ఉన్నాయని స్పష్టీకరణ**

**పార్కింగ్ సదుపాయం లేకపోవడం కూడా ఒక కారణమని వెల్లడి**



జనసేన అధినేత పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. శేరిలింగంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సమావేశం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వడం లేదని డీసీపీ శ్రీనివాస్ స్పష్టం చేశారు. శాంతిభద్రతల సమస్యలు, పార్కింగ్ సదుపాయం లేకపోవడం వంటి కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. డీసీపీ మీడియాతో మాట్లాడుతూ.. జనసేన ప్రధాన కార్యదర్శి తమను కలిసి సభకు అనుమతి కోరారని తెలిపారు. ఈ సమావేశానికి సుమారు 2,000 మంది కార్యకర్తలు వస్తారని దరఖాస్తులో పేర్కొన్నారని చెప్పారు. అయితే, ఇటీవల ఏపీ నేతలు చేసిన కొన్ని వ్యాఖ్యల కారణంగా తెలంగాణలో ఉద్రిక్త వాతావరణం నెలకొందని తెలిపారు. ముఖ్యంగా ప్రొఫెసర్ నాగేశ్వరరావుపై ఆంధ్రప్రదేశ్‌లో కేసులు నమోదు కావడంతో ఇక్కడి ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సభ నిర్వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చెలరేగే ప్రమాదం ఉందని అన్నారు. దీంతో పాటు, సభకు వచ్చే రెండు వేల మందికి సరిపడా పార్కింగ్ సౌకర్యం లేదని కూడా తెలిపారు. జనసేన నేతలు పార్కింగ్ కోసం ఎఫ్‌సీఐకి చెందిన భూమిని ఉపయోగించుకోవాలని భావించినా, ఆ భూమిపై కోర్టులో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించామని... ఈ కారణాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతలకు విఘాతం కలగకూడదనే ఉద్దేశంతో సభకు అనుమతి నిరాకరించినట్లు డీసీపీ స్పష్టం చేశారు.




## నాగర్‌కర్నూల్‌లో ఘోర ప్రమాదం.. కారు బోల్తా పడి ఇద్దరి మృతి

**నాగర్‌కర్నూల్ జిల్లాలో జాతీయ రహదారిపై ఘటన**

**వేగంగా వెళ్తున్న కారు బోల్తా.. ఇద్దరు అక్కడికక్కడే మృతి**

**మృతులు వంగూరు గ్రామానికి చెందిన బాలు, ప్రవీణ్‌గా గుర్తింపు**

**ప్రమాదంలో మరొకరి పరిస్థితి విషమం.. ఆసుపత్రికి తరలింపు**

తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడటంతో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై కల్వకుర్తి మండలం తాండ్రా గేట్ సమీపంలో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. వంగూరు గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కారులో ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులను బాలు, ప్రవీణ్‌గా గుర్తించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మూడో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండటంతో, అతడిని వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమా చారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి పంపించి, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ శక్తి ప్రదర్శనకు రంగం సిద్ధం

**...జూన్ 3 సమావేశానికి భారీగా తరలిరావాలి: జింకల మల్లేష్**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 1 :

సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు, టీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తార్నాకలో సోమవారం ఆయన మాట్లాడుతూ, జూన్ 3న సీతాఫలమండిలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న విస్తృత స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టి. రామారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం అంశాలపై ఈ సమావేశంలో కీలక చర్చలు జరుగనున్నాయని పేర్కొన్నారు. ఓటర్ల సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)ను పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. అలాగే పార్టీ సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధన కోసం నిరంతరం పనిచేస్తోందని, కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని జింకల మల్లేష్ అన్నారు. బూత్ స్థాయి కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జీలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ జన్మదిన వేడుకలు..

మాదాపూర్ వార్త మిర్రర్ : తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెల్పిన సికింద్రాబాద్ డిసిసి ప్రధాన కార్యదర్శిగా మీసం లవకుమార్, సయ్యద్ అజారుద్దీన్, మల్లేష్ కిరణ్, ఆయన జన్మదిన సందర్భంగా వారిని శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేయించి పూల బొకే అందించి ఇలాంటి పుట్టిన రోజులు జరుపుకుంటూ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఓబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని తెలిపారు.

# బొంగు ప్రసాద్ గౌడ్ మాతృమూర్తి దశదిన కార్యక్రమంలో ప్రముఖుల నివాళులు

**చిన్నకొండూరులో అమ్మ యాదీ సభ నిర్వహణ -- మాతృమూర్తికి ఘన శ్రద్ధాంజలి**

**దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు-బంధుమిత్రులు**

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలో బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ గారి మాతృమూర్తి 10వ రోజు కార్యక్రమం అమ్మ యాదీ సభ రూపంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వివిధ సామాజిక, రాజకీయ, బహుజన మరియు గౌడ సంఘాల ప్రముఖులు హాజరై మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, మాతృమూర్తి జీవితకాలంలో కుటుంబ విలువలు, సామాజిక సేవా భావం, మానవీయతకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. వారి ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బహుజన నాయకులు విజిఆర్ నారగోని, నల్ల సూర్యప్రకాష్, హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ చలకాని వెంకట్ యాదవ్ , బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసీ సురేష్, మహిళా నాయకురాలు సరస్వతి, హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర గీతా కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమట భూపాల్,



మధు భూంపల్లి, రాకేష్ నాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, స్థానిక గౌడ సంఘ నాయకులు గాయతి జంగయ్య గౌడ్, గాయత్రి ముత్యాలు గౌడ్, బొంగు అంజన్ కుమార్ గౌడ్, చెరుకు రమేష్ గౌడ్, అదేవిధంగా నాయకులు పెద్దకొండూరు సర్పంచ్ ఇస్తారి యాదవ్, ప్రముఖ గౌడ సంఘ నాయకులు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, బంధుమిత్రులు, పార్టీ నాయకులు పాల్గొని మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పచ్చి రొట్ట(జిలుగు)పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 1

వర్షా కాలం పంట సాగుకు రైతులకు ప్రోత్సాహం అందించే లక్ష్యం తో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ భూపతిపూర్ ఆధ్వర్యం లో పచ్చి రొట్ట (జిలుగు)పంపిణీ కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీని ద్వారా నేల సారవంతం పెరిగి తదుపరి పంటకు పోషకాలు అందుతాయని అన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో పచ్చి రొట్టు పంట విస్తృతంగా సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ముక్తేశ్వర్, ఏఈవో పద్మావతి, డైరెక్టర్ నేతుల లక్ష్మీ నారాయణ, నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు సంఘ సిబ్బంది రాజేష్, రంజిత్, రైతులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లకు ఊరట.. పెండింగ్ బిల్లుల చెల్లింపులకు మార్గం సుగమం

**....డిసెంబర్ నాటికి బకాయిల క్లియరెన్స్‌కు ఎంఎంసీ కమిషనర్ హామీ**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 1: 0

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు, బడ్జెట్ కేటాయింపులు మరియు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిల అంశాలపై ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డితో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ మల్కాజిగిరి ప్రతినిధులు సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, పెండింగ్ బిల్లుల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి ఐదు రోజుల సమయం ఇవ్వాలని కోరిన కమిషనర్, డిసెంబర్ నెల వరకు ఉన్న పెండింగ్ బిల్లుల చెల్లింపులను పూర్తిచేసేందుకు కార్యాచరణ చేపడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ అంశంపై మరింత సమగ్రంగా చర్చించేందుకు వచ్చే మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇంజినీరింగ్, ఫైనాన్స్ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కాంట్రాక్టర్ల సమస్యలను దశలవారీగా పరిష్కరించి, అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమిషనర్ స్పందన పట్ల కాంట్రాక్టర్స్ అసోసియేషన్



ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ మల్కాజిగిరి అధ్యక్షుడు ఎం. నరసింహ, ప్రధాన కార్యదర్శి గండికోట ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులు శివరాం, రూపాని వెంకన్న, గుర్రం ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.



## గ్రామస్తుల సౌకర్యార్థం బాడీ ఫ్రీజర్ అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన విశ్రాంత గ్రామ కార్యదర్శి ఎనుగంటి రాములు యొక్క కుమారుడు ఎనుగంటి జగన్, వారి తాత నానమ్మల జ్ఞాపకార్థంగా "బాడీ ఫ్రీజర్" కొనుగోలు చేసి గ్రామస్తుల, ఇతర ప్రజల సౌకర్యార్థం సోమవారం మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ చేతుల మీదుగా రామాజీపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వసంత మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సేవ భావం తో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. గ్రామాల్లో యువత సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని, మానవ సేవయే మాధవ సేవ అని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి బంథారపు మహేష్, ఉప సర్పంచ్ ఇద్దాం సుధీర్ రెడ్డి, దాత ఎనుగంటి రాములు, మాజీ సర్పంచ్ లు వాసరి రవి, దశమందం వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ జకిలేటి హరీష్ రావు, వార్డ్ సభ్యులు చిలివేరి జల, ఏనుగంటి లావణ్య, మర్రి కళ్యాణి, కంటే భూమేష్, తోట్లే విష్ణు గ్రామ నాయకులు కోలరాజు, అనుపురం సత్యం గౌడ్, దుగ్యాల రమాపతిరావు, యాచమననేని సంతోష్ రావు, లక్ష్మీపతి రావు, రాజేశ్వర్ రావు, ఏనుగంటి రవి, మండల నాయకులు బర్కాం మల్లేశం, ఎలిగేటి అనిల్ కుమార్, గోపి రాజారెడ్డి, మహిపాల్ రెడ్డి, నాగరాజు, రాకేష్ నాయక్, మహిళ సంఘాల సభ్యులు, గ్రామ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కత్తుల అఖిల్ బాబు జన్మదినం సందర్భంగా ఏరియా ఆసుపత్రి వద్ద అల్పాహార వితరణ

**అల్పాహార వితరణ దాతలకు కృతజ్ఞతలు తెలిపిన లయన్ సిద్ధప్ప నూల**




వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రముఖ

వ్యాపారవేత్త కత్తుల రాంబాబు- సునీతల కుమారుడు కత్తుల అఖిల్ బాబు జన్మదినం సందర్భంగా తాతయ్య బోయ గ్యాలయ్య నానమ్మ బోయ అన్నమ్మ గార్ల ఏరియా ఆసుపత్రి వద్ద అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ 336వ రోజు ఉచిత నిత్య అల్పాహార వితరణ కార్యక్రమంలో 250 కి పైగా లబ్ధి పొందినట్టు తెలిపారు,




అల్పాహార వితరణ కార్యక్రమానికి దాతృత్వం చాటిన దాతలు లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట అధ్యక్షులు లయన్ గాలయ్య -లయన్ అన్నమ్మ బోయ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు లయన్స్ సిద్ధప్ప లయన్ రవీంద్రరావు బాచుపల్లి వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేద్దాం ముందు ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి అపర్ణలకు సహాయం అందించాలని కోరుకుంటు న్నామన్నారు మీ సహకారం మాకు ఎల్లప్పుడూ అవసరం అని తెలిపారు


# మీరు అందించిన అంశాన్ని ఆధారంగా తీసుకుని, ప్రముఖ తెలుగు దినపత్రికలో ప్రచురణకు అనువుగా, భావోద్వేగంతో కూడిన వార్తను ఇలా రూపొందించవచ్చు:

**తెలంగాణ సాధన త్యాగాల ఫలితం.. రాష్ట్ర అభివృద్ధే ఉద్యమకారుల లక్ష్యం**

**రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జింకల మల్లేష్**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 1 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలు, వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, విద్యార్థుల పోరాటాల ఫలితమని తెలంగాణ ఉద్యమ నాయకుడు, టీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో మాట్లాడిన జింకల మల్లేష్, తెలంగాణ ఉద్యమ రోజులను గుర్తు చేసుకున్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా సాగిన ఉద్యమంలో తాను చురుకుగా పాల్గొన్నానని, ఉద్యమ కాలంలో ఎన్నో నిరసన కార్యక్రమాల్లో పాల్గొని జైలు జీవితం కూడా అనుభవించానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, మేధావులు, ప్రజా సంఘాలు



ఏకతాటిపై నిలబడి పోరాడిన ఘన చరిత్రను ఎవరూ మరవలేరన్నారు. ఉద్యమ సమయంలో మాజీ మంత్రులు పద్మారావు గౌడ్, కేటీఆర్, హరీష్ రావు తదితర నాయకుల నాయకత్వంలో జరిగిన కార్యక్రమాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. రాష్ట్ర సాధనతో ఉద్యమం ముగియలేదని, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, రైతుల సంక్షేమం వంటి లక్ష్యాల సాధన కోసం ఇంకా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించడం ప్రతి ఉద్యమకారుడి బాధ్యత అని చెప్పారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి అందరూ కృషి చేయాలని జింకల మల్లేష్ పిలుపునిచ్చారు.

## రామాజీపేట్ శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులు గా వాసరి రవి యాదవ్, నేతుల తిరుపతి యాదవ్**





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన శ్రీకృష్ణ యాదవ సంఘాలకు ఇద్దరు చొప్పున నలుగురు పెద్ద మనుషులను ఎన్నుకున్నారు. పెద్ద సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గా నేతుల తిరుపతి యాదవ్, సంఘ సాయిలు యాదవ్, మరొక సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గా వాసరి రవి యాదవ్, మ్యాకల రాజారెడ్డి యాదవ్ లను ఎన్నుకున్నారు. సంవత్సరానికి ఒక్కసారి జరిగే సర్వసభ్య సమావేశంలో ఆదాయ వ్యయాలను సరిచూసుకుని, చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం రెండు సంఘాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, పటిష్ఠతకు, యాదవుల ఐక్యత కు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు వేల్పుల స్వామి యాదవ్, గుర్రు మల్లారెడ్డి యాదవ్, గొనె విష్ణు యాదవ్, మర్రి తిరుపతి యాదవ్, గడ్డం మల్లారెడ్డి యాదవ్, బోయిని నరేందర్ యాదవ్, ఎట్టెం గంగారెడ్డి యాదవ్, సంఘ రాజన్న యాదవ్, వీరవేని మహేష్ యాదవ్, సుధాకర్ యాదవ్, మ్యాకల రాజేష్ యాదవ్ ఇరు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధించగలం- శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్

## ప్రభుత్వం వెంటనే సగర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి- ఉప్పరి శేఖర్ సగర



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

గచ్చిబౌలి టి ఎన్జీవో కాలనీ లో టీఎన్జీవో ఆత్మీయ భవన్ లో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర అధ్యక్షతన జరిగిన గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం సర్వసభ్య సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ సగరులు ఐక్యత చాటితినే హక్కులు సాధిస్తాం అని అన్నారు.బీసీలు ఎదగాలంటే కలిసికట్టుగా పోరాడాలని సూచించారు. సగరులకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సగర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికులుగా ఉన్న సగరుల కోసం సగర ఫెడరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ విడుదల చేసి సగరులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మోడల రవి సగర మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం పాలకమండలిని ఈరోజు రద్దయినట్లుగా ప్రకటించడం జరిగినది.తొందర లోనే తేదీని ప్రకటించి గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ఎన్నికలు జరపాల్సిందిగా రాష్ట్ర సగర సంఘాన్ని కోరడం జరిగినది.ఈ కార్యక్రమ ఏర్పాట్లను చేసిన టీఎన్జీవో సగర సంఘమునకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం గౌరవాధ్యక్షులు హరి కిషన్ సగర ,ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యంసగర , గౌరవ సలహాదారులు కే పి రామ్ సాగర్, ఆర్.బి ఆంజనేయులు సగర, భగీరథ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సగర , యాదాద్రి అన్నదాన సత్రం అధ్యక్షులు కే పి రాములు సగర,జాతీయ సాల్ట్ మేకర్స్ ఉపాధ్యక్షులు ఉదయ్ సగర,రాష్ట్ర సగర మహిళా



సంఘం ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి సగర, గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు అస్కాని వెంకట స్వామి సగర ,ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట రాములు సగర,కోశాధికారి దిండి రామస్వామి సగర,గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర ,ప్రధాన కార్యదర్శి గౌని సాయికుమార్ సగర గారు ,కోశాధికారి వేముల మహేష్ సగర,టి ఎన్జీవోస్ కాలనీ సగర సంఘం అధ్యక్షులు ఆవుల బాలరాజు సగర, ప్రధాన కార్యదర్శి గౌని చంద్రమౌళి సగర,కోశాధికారి స్వాశాని చంద్రశేఖర సగర ,గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతీయ సంఘాలు సభ్యులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఫిల్టర్ బెడ్ ల వద్ద సెక్యూరిటీ పెంచాలి

## -సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిమాండ్-



వార్త మిర్రర్, మందమర్రి,

జూన్ 1:సింగరేణి యజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిల్టర్ బెడ్ ల వద్ద కార్మికులకు రక్షణ ణ చర్యలు పటిష్టం చేసి పనిముట్లను అందుబాటులో ఉంచాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అల్లి.రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి లు డిమాండ్ చేశారు. సోమవారం సివిల్ డిపార్ట్ మెంట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమయాలను పరిష్కరించాలని కోరుతూ సివిల్ అధికారులకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపార్ట్మెంట్ కార్మికులపై చిన్న చూపు తగదన్నారు. ఫిల్టర్ బెడ్ ల వద్ద సెక్యూరిటీ లేకపోవడం మూలంగా దొంగలు గుంపులుగా వస్తున్నారని, ఈ మధ్య దొంగతనాలు జరగడం వలన డ్యూటీలో ఉన్న పంపు డ్రైవర్లు భయాందోళనకు గురవుతున్నందున సెక్యూరిటీ సిబ్బందిని పాత పద్ధతిలో కొనసాగించాలన్నారు. సూపర్వైజర్ల కొరత ఉన్నందున మరొక సూపర్వైజర్ను నియమించాలని, వాల్వ్ మెన్ ప్రమోషన్ వచ్చిన వారికి ఇప్పటివరకు రెంచ్ పానలు ఇవ్వలేదని, ఫిట్టర్లకు టూల్స్ ఇవ్వాలని, రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని అవుట్డోర్లో పనిచేస్తున్న వాల్వ్ మెన్ ఇతర సిబ్బందికి రేయిన్ కోట్లను ఇవ్వాలని, పాత వాల్వు ఛాంబర్ లన్నింటినీ మరమ్మత్తులు చేసి ఇసుకతో నింపాలని, యాక్టింగ్ ప్యానెల్ లిస్టును డిస్ప్లే చేసి ప్రమోషన్లను ఇవ్వాలని,కొత్త పనిముట్లు ఇవ్వాలన్నారు.కార్మికుల సమస్యలను జిఎం దృష్టికి తీసుకు వెళ్తామనీ ఆదికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సివిల్ డిపార్ట్మెంట్ పిట్ సెక్రటరీ ఆగిటి రాజకుమార్, సివిల్ డిపార్ట్మెంట్ అధ్యక్షులు బోనాల మహేందర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బాసబోయిన కుమార స్వామి, కే.శ్రీనివాస్, పినగాని శంకర్, ఆవాల రాజశేఖర్ రెడ్డి, పంజా ప్రవీణ్, జి కరుణాకర్ లు పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు...

**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారి క్యాంప్ ఆఫీసులో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి నోట్ బుక్స్ పెన్స్ మరియు స్కూల్ మెటీరియల్స్ అందించడం జరిగింది....**



వార్త మిర్రర్ మోత్కూర్ జూన్ 1

మోత్కూరు మండల కేంద్రంలో రామలింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో పైళ్ల సోమిరెడ్డి అధ్వర్యం ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు .అనంతరం ఐదు వందలు మందికి మహా అన్నదాన ప్రసాదం ఏర్పాటు చెయ్యడం జరిగింది...రాజగోపాల్ రెడ్డి గారి క్యాంప్ కార్యాలయం లో నిర్వ హించిన రక్త దాన శిబిరంలో మోత్కూర్ యువజన కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి కిరణ్, బొల్లేపల్లి శ్రవణ్, కాశమేని రవికుమార్, మహమ్మద్ షాకిర్, బీసు రాహుల్ ఐదుగురు వ్యక్తులు రక్తదానం చేసి మెమొంటోళ్లు అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వంగాల సత్యనారాయణ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి . టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్.కౌన్సిలర్లు, కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట రమణ నగేష్, కూర్మిళ్ల ప్రమీల రాములు, ఎ ఎం సి డైరెక్టర్ ఎమ్ డి. సమీర్, మాజీ సర్పంచ్ తండా సత్తయ్య, ఉప సర్పంచ్ బండ లింగయ్య,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్,బొల్లెపల్లి శ్రవణ్, కాశమేని రవి కుమార్,అలకుంట్ల శ్రీను,బీసు రాహుల్, తదితరులు పాల్గొన్నారు

# మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

## జీవో నెంబర్ 51ని సవరించి , ఉద్యోగ భద్రత కల్పించాలి, జగిత్యాల జిల్లా సీఐటీయూ వినతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 1

గ్రామ పంచాయతీ సిబ్బందికి 1వ తేదీన వేతనాలు చెల్లిస్తామని ప్రతి నెల వేతనాలకు రూపాయలు 50 కోట్లు ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నాశీ. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన ప్రకారం కార్మికులకు చెల్లించే వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని పంచాయతీ సిబ్బందిని (02) రెండవ పి ఆర్ సి లో గుర్తించాలి. జీవో నెంబర్ 51 నీ సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే కేటగిరీలనూ కొనసాగించాలని, ఆన్ లైన్లో నమోదు కానీ వారి కార్మికుల పేర్లను నమోదు చేయాలి. తొలిగింపులకు వేధింపులు పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టాలి. ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలి. 60 సంవత్సరాలు పై బడిన అనారోగ్య పాలైన సహజ ప్రమాదవశాత్తు మరణించిన ఇతర కారణాల వల్ల పనిచేయలేని కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలి. అట్టి పద్ధతిలో ఇప్పటికీ పనిచేస్తున్న కార్మికుల పేర్లను ఆన్ లైన్లో నమోదు చేయాలని, ప్రమాదం జరిగి మరణించిన సిబ్బందికి 20 ఇరువై లక్షల నష్టపరిహారం చెల్లించాలని, వారి కుటుంబ సభ్యులకు ఒకరికి ఉద్యగం ఇవ్వాలి. కార్మికులందరికీ 10 పది లక్షల ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలి. పంచాయతీ రాజ్ చట్టం 2000 రెండు వేల సంవత్సరానికి ముందు గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బంది అర్హత సీనియారిటీ నైపుణ్యం బట్టి పదోన్నతులు కల్పించేవారు. ఆ సందర్భంలోనే జీవో నెంబర్ 112 , 212 , ప్రకారం 05 నుండి 10 సంవత్సరాల సర్వీస్ ఉన్నవారిని రెగ్యులర్ చేయాలి. గత ప్రభుత్వాలు లిస్ట్ ఔట్ చేశాయి. కావున అదే పద్ధతిలోనే చేయాలని, ఆ ప్రకారం అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించకుండా జీవో నెంబర్ 69 సెక్షన్ - - 77 నీ తీసుకొచ్చి 10,000/- వేల పోస్టులను ఇతర డిపార్టుమెంటులోనీ ఉద్యోగులతో పంచాయతీ కార్యదర్శుల నియామకం చేసి పంచాయతీ సిబ్బందికి తీరని అన్యాయం చేశారు. పైగా 2018 లో జీవో నెంబర్ 51 పేరుతో మల్టీ పర్పస్ పేరుతో నైపుణ్యము లేని పనులు చేయించడం వలన కార్మికులు అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. ట్రాక్టర్ నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడం లేదు. వాహనాలకు ఇన్సూరెన్సు చేయించకపోవడం వల్ల ఇటీవల కాలంలో అనేక ప్రమాదాలు జరిగి కార్మికులకు ఎలాంటి నష్టపరిహారం అందని పరిస్థితి ఏర్పడింది. కావున జోక్యం చేసుకొని పైన తెలియ పరిసిన మా సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ సీతక్క దృష్టికి తీసుకు వెళ్లాలని మండల పరిషత్ అధికారి, మండల పంచాయతీ అధికారి సారంగాపూర్ లకు వినతిపత్రం ఇవ్వడము జరిగింది. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి మల్లేశం తో పాటు గ్రామ పంచాయతీ కార్మికులు, మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన శ్రీకాంత్, చిల్ముల లచ్చన్న, చిట్యాల రాజన్న, పి.నిర్మల, నాతరిగంగమ్మ ,పోషమ్మా, నక్క లక్ష్మీ, పోశవ్వ బి.పోశవ్వ, గంగాధర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం

**వార్త మిర్రర్ మోత్కూర్ జూన్ 1 మోత్కూరు మండలం దాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయి పూర్తి చేసుకున్న శ్రీరాముల నవీన్ అనూష ఇళ్లు గ్రామ సర్పంచ్ శ్రీమతి కర్నె జ్యోతి వీరేశం చేతుల మీదుగా గృహ ప్రవేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొని శ్రీరాముల నవీన్ అనూష దంపతులను శాల్వా తో సన్మానించినారు.**





# అల్లీ పూర్ లో ఉచిత బాస్కెట్ బాల్ వేసవి శిక్షణా శిబిరం ముగింపు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 1జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆద్వర్యంలో మే 1 వ తేదీ నుండి అల్లీ పూర్ లో ప్రారంభం అయిన ఉచిత బాస్కెట్ బాల్ వేసవి శిక్షణా శిబిరం సోమవారం తో ముగిసినట్లు శిక్షణ శిబిర నిర్వాహకుడు పి. క్రిష్ణ ప్రసాద్ పిడి . తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో ఈ పాల్గొన్న విద్యార్థులు బాస్కెట్ బాల్ క్రీడకు సంబంధించిన మెలకువలు నేర్చుకున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు లీగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను గ్రామ సర్పంచు ఎంబారీ గౌతమి వెంకటేష్ లు అంద జేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్ మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసికోల్లసం తో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందని, క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు చదువులో ముందుంటారని అన్నారు. పోటీల విజేతలు మొదటి స్థానం, ఓ.శేషీ ప్రియ టీమ్, ద్వితీయ స్థానం ప్రణతి టీమ్, తృతీయ స్థానంలో శ్రీనిధి టీం లు గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినయ్, వార్డు మెంబర్ ప్రశాంత్, సీనియర్ ఉపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు లు పాల్గొన్నారు.



# ఘనంగా జేపీ సీనియర్ నేత పంగ శ్యామ్ జన్మదిన వేడుకలు

## పంగ శ్యామ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేకు తినిపించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

ఎల్బీనగర్ 1 జూన్ :ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోలు డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పంగ శ్యామ్ తన జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తన పుట్టిన రోజును పురస్కరించుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ పంగా శ్యాముకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించి కేకు తినిపించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు, తన అభిమానులు, కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని గుర్తు చేశారు. మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా తన ఇంటికి వెళ్లి కలవగా తనను ఆప్యాయంగా పలకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు తన చేతుల మీదుగా కేక్ కట్ చేయించి తినిపించడం ఎప్పటికీ మర్చిపోలేనని శ్యామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 16 నెలలుగా నివేదిక ఇవ్వని "డిపివో"

## రాష్ట్ర కమీషనర్ ఆదేశాలు కూడా భే ఖాతర్

## చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు




వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి జూన్ 1జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ గత 16 నెలలుగా నివేదిక సమర్పించకుండా జాప్యం చేస్తున్నారని పలు అనుమానాలతో ఆరోపిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ ప్రజా వాణిలో కోరుట్లకు చెందిన చుక్క గంగారాజం పిర్యాదు చేశారు. 2025 సెప్టబర్ మాసంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ జారీ చేసిన ఆదేశాలను సైతం జిల్లా పంచాయతీ అధికారి భే ఖాతర్ చేశారని పిర్యాదు దారుడు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పై 2025 మార్చ్ 3న జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. కోరుట్ల ఎంపివో విచారణ అనంతరం పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు. సంజాయిషీ స్వీకరించిన డిపివో చట్టపరమైన చర్యల కొరకు జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించాల్సి ఉంది. కానీ జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ నేటి వరకూ జిల్లా కలెక్టర్ కు ఎలాంటి నివేదిక సమర్పించకుండా కాల యాపన చేస్తున్నారని పిర్యాదు దారుడు చుక్క గంగారాజం ఆరోపించారు. అనేక మార్లు పిర్యాదులు చేస్తూ ప్రత్యక్షంగా డిపోవో ను కలిసినా ఫలితం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిపివో చేస్తున్న కాలయాపన పై తనకు పలు అనుమానాలు కూడా కలుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కు సోమవారం ఇచ్చిన పిర్యాదులో చుక్క గంగారాజం పేర్కొన్నారు.



# అగ్ని ప్రమాదానికి గురైన పామాయిల్ తోటలకు నష్టపరిహారం అందించాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో అగ్నిప్రమాదానికి గురి అయిన దువ్వాక విజయ్ అనే రైతు పామాయిల్ తోటను మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి. మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ యువజన నాయకులు తాటిపర్తి కృష్ణా రెడ్డి లు పరిశీలించారు .జీవన్ రెడ్డి అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ జిల్లాలో చాలా గ్రామాలలో పామాయిల్ తోటలు అగ్నిప్రమాదానికి గురి అవుతున్నాయి .రెవెన్యూ శాఖ, అర్టికల్చర్ శాఖ వారు నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదించాలి. పామాయిల్ రైతులకు నష్టపరిహారంగా ఆర్థిక సహాయంతో పాటు వారికి డ్రిప్ సిస్టం రీస్టోర్ కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, వివిధ హోదాలో ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.